క్లుప్తంగా

సీసీ రోడ్ల పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్‌): మండల పరిధిలోని నర్సాయిపల్లిలో రూ.10లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను శుక్రవారం జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు చేట్కూరి కమలాకర్‌యాదవ్‌, లక్ష్మారెడ్డి, శ్రీను, బచల శ్రీనివాస్‌, బాలరాజు యాదవ్‌, జీవన్‌రెడ్డి, జెళ్ళ శ్రీనివాస్‌, కనకచంద్రం, శ్రీదర్‌ రెడ్డి, మహేశ్‌, బండి కృష్ణ, హరిభూషణ్‌, కొమ్మురవి తదితరులు పాల్గొన్నారు.

మోతెలో పోలీస్‌ కళాజాత


పనులను ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని మోతెలో గురువారం రాత్రి భూంపల్లి పోలీసులు కళాజాత నిర్వహించారు. పోలీస్‌ కళా బృందం సభ్యులు కనువిప్పు కార్యక్రమంతో గ్రామస్తులకు చైతన్యం కలిగించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్‌ నేరాలు, హెల్మెట్‌ వినియోగం, మూఢనమ్మకాలు, మంత్ర తంత్రాలు, సామాజిక రుగ్మతలపై ఎల్‌ఈడీ స్క్రీన్‌ ద్వారా ప్రజలకు అవగాహన కలిగించారు. భూంపల్లి ఎస్‌ఐ భువనేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్‌ కాలేరు శ్రీనివాస్‌, కళా బృందం సభ్యులు బాలు, రాజు, రవీందర్‌, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు రవి, రవీందర్‌, ఎల్లయ్య, తిరుమలయ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

కొండపాక(గజ్వేల్‌): కొండపాక మండలంలోని దుద్దెడలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్‌ హాల్లో శనివారం మండలంలోని వివిధ గ్రామాల బీఆర్‌ఎస్‌ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ సమక్షంలో కాంగ్రెస్‌ పార్టీలో చేరుతున్నట్లు కాంగ్రెస్‌ నాయకుడు అనంతుల నరేందర్‌ తెలిపారు. ఉదయం 8 నుంచి 9 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి కాంగ్రెస్‌ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నరేందర్‌ తదితరులు హాజరవుతారని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్‌ పట్టివేత

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని తోటపల్లి శివారులో గల మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగాఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకున్నమని పోలీసులు తెలిపారు. స్టేషన్‌కు తరలించినట్లు వారు చెప్పారు.

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్‌


విజయ్‌కుమార్‌గౌడ్‌

దుబ్బాకరూరల్‌: మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన చేపూరి విజయ్‌కుమార్‌గౌడ్‌ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదిర్శిగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు నీలం దినేశ్‌ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్‌ ఉపేందర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

హాఫ్‌ మారథన్‌ను విజయవంతం చేయాలి

ఏసీపీ సతీశ్‌

హుస్నాబాద్‌: పోలీస్‌, రన్నర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో 10న హుస్నాబాద్‌లో నిర్వహించే హాఫ్‌ మారథాన్‌ రన్నింగ్‌ పోటీలను విజయవంతం చేయాలని ఏసీపీ సతీశ్‌ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో హాఫ్‌ మారథాన్‌ నిర్వహణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తేదీ ఉదయం 5 గంటల నుంచి అక్కన్నపేట రోడ్‌లో హాఫ్‌ మారథాన్‌ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 9న మల్లెచెట్టు చౌరస్తాలోని రాజరాజేశ్వర ఫంక్షన్‌హాల్‌లో రన్నర్‌ టీషర్ట్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న వారికి మెడల్స్‌తో పాటు అల్పాహారం, తాగునీటి వసతి కల్పించినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌, సిద్దిపేట పోలీస్‌ కమిషనర్‌ అనురాధ హాజరుకానున్నట్లు చెప్పారు. సమావేశంలో సీఐ శ్రీనివాస్‌, రన్నర్స్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు ఆకుల వెంకట్‌, ఎస్‌ఐ మహేశ్‌, అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి అమ్మిగల్ల రమేష్‌, కో ఆర్డినేటర్‌ చింతకింది శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.


జగదేవ్‌పూర్‌(గజ్వేల్‌): శివుడి భారీ విగ్రహం ఆవిష్కరణ


సిద్దిపేటరూరల్‌: ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు


చేర్యాల (సిద్దిపేట) :పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి


గజ్వేల్‌రూరల్‌: పూజలు నిర్వహిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

అఖండం.. అమోఘం.. శివనామస్మరణం

మహాశివరాత్రిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా హరోం హరహర అంటూ శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. తెల్లవారుజామున నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఘనంగా పూజలు నిర్వహించి పులకించిపోయారు.


అక్కన్నపేట(హుస్నాబాద్‌): పార్వతీ రామలింగేశ్వర స్వామికి పట్టు వస్త్రాలతో వస్తున్న మంత్రి పొన్నం


బెజ్జంకి(సిద్దిపేట): క్షీరాభిషేకం చేస్తున్న భక్తులు


కొండపాక(గజ్వేల్‌): వెండి భస్మ రేఖలను అందజేస్తున్న అమరనాథ్‌, పద్మావతి


తొగుట(దుబ్బాక): చంద్రమౌళీశ్వరుడి కల్యాణంలో శ్రీనివాస్‌రెడ్డి దంపతులు


వర్గల్‌(గజ్వేల్‌): వర్గల్‌ ఆలయంలో బారులు తీరిన భక్తులు


ప్రశాంత్‌నగర్‌(సిద్దిపేట): పండ్లు పంపిణీ చేస్తున్న ఇర్షాద్‌ హుస్సేన్‌


సిద్దిపేటరూరల్‌: హరికృష్ణను సన్మానిస్తున్న నాయకులు

పల్లెల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆకునూరు, కొత్త దొమ్మాట, కడవేర్గు, రాంపూర్‌, వేచరేణి గ్రామాల్లో ఎస్డీఎఫ్‌, ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పలు గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు ప్రారంభించామన్నారు. ఆయన వెంట మల్లన్న ఆలయ కమిటీ చైర్మన్‌ పర్పాటకం లక్ష్మారెడ్డి, పీఏసీఎస్‌ డైరెక్టర్‌ కొమ్ము రవి, పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, నాయకులు శివరాజ్‌యాదవ్‌, శ్రీనివాస్‌, శివశంకర్‌, నరేందర్‌, యాదగిరి, జీవన్‌రెడ్డి, భాస్కర్‌, దామోదర్‌, రఘువీర్‌, రమేశ్‌, శ్రీకాంత్‌, వెంకటేశ్‌, రమేశ్‌, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

పండ్ల ధరలకు రెక్కలు


పండ్లను కొనుగోలు చేస్తున్న భక్తులు

- పండుగల నేపథ్యంలో పెరిగిన రేట్లు
- గతేడాదితో పోలిస్తే రెట్టింపు
- దిక్కుతోచని స్థితిలో భక్తులు

దుబ్బాక: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పండ్ల ధరలు ఆకాశాన్ని అంటాయి. గత ఏడాది కంటే మరింత అధికమయ్యాయి. భక్తుల ఉపవాసాలు, వ్రతాల కారణంగా వ్యాపారులు పండ్ల ధరలను అమాంతం పెంచేశారు. దుబ్బాకకు మహారాష్ట్ర, పంజాబ్‌ వంటి ఇతర రాష్ట్రాల నుంచి పండ్లు దిగమతి జరుగుతుంది. గత వారం డజన్‌ అరటిపళ్లు రూ.60 ఉండగా శివరాత్రి రోజున వాటి ధర ఏకంగా రూ.80కు చేరింది. అలాగే మూడు ఆపిల్‌ పండ్లు రూ.120 వరకు డిమాండ్‌ పలికింది. ద్రాక్ష, సంత్రాలు మూడు రోజుల క్రితం కిలో రూ.70 ఉంటే అవి రూ.95 వరకు పెరిగాయి. కిలో దానిమ్మ రూ.220 నుంచి అమాంతం రూ.260కు పెరిగింది. భక్తుల ఉపవాసాలు, నోములు, వ్రతాల కారణంగా కేవలం ఒకే రోజులో పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. దుబ్బాకలో తెలంగాణ తల్లి, బస్టాండ్‌ ఆవరణలో దాదాపు 15కు పైగా పళ్ల దుకాణాలు ఉన్నాయి. శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పట్టణంలో లక్షల్లో వ్యాపారం జరిగినట్టు అంచనా.

భారీగా పెరిగిన ధరల



ప్రతీ సంవత్సరం శివరాత్రికి పళ్ల ధరలు భారీగా పెరుగుతాయి. కానీ ఈ ఏడాది ధరలు రెండు రెట్లు పెరిగాయి. ఉపవాసాలు, వ్రతాలు ఉండడంతో కేవలం పళ్లు, పాలు మాత్రమే భక్తులు స్వీకరిస్తారు. వాటిని కొనాలంటేనే భయమేస్తోంది.

– మంజుల, పెద్ద చీకోడ్‌

దూర ప్రాంతాల నుంచి దిగుమతి



శివరాత్రికి ధరలు అధికంగా ఉంటాయి. ఈ సీజన్ల సాధరణంగా పండ్లను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. అదేవిధంగా పండ్లకు డిమాండ్‌ ఎక్కువ పెరగడంతో మేము అధిక ధరలకు దిగుమతి చేసుకుంటున్నాం.

– రాయిని పండు, పళ్ల వ్యాపారి, దుబ్బాక

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

డీబీఎఫ్‌ రాష్ట్ర కార్యదర్శి ఏగొండస్వామి

గజ్వేల్‌: మహిళలు తమ శక్తిని చాటుకొని సమాజంలో రాణించాలని డీబీఎఫ్‌(దళిత బహుజన ఫ్రంట్‌) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆకాంక్షించారు. శుక్రవారం డీబీఎఫ్‌ ఆధ్వర్యంలో దాచారం, కొడకండ్ల, ప్రజ్ఞాపూర్‌ గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తమ హక్కులను సాధించుకోవడానికి మహిళాలోకం ముందుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

కొండపాక(గజ్వేల్‌): కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. లకుడారంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య ఆధ్వర్యంలో పీఎస్‌ఆర్‌ ట్రస్టు నిర్వాహకుడు పొల్కంపల్లి నరేందర్‌ మహిళలను శాలువాతో సన్మానించి గిఫ్టులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌, కరుణాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

గజ్వేల్‌రూరల్‌: ఎస్‌ఎఫ్‌ఐ, యూటీఎఫ్‌ ఆధ్వర్యంలో గజ్వేల్‌ ఎడ్యుకేషన్‌ హబ్‌ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్‌ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.


బెజ్జంకి(సిద్దిపేట): కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఎస్‌ఐ


కొండపాక(గజ్వేల్‌): బహుమతులతో మహిళలు


గజ్వేల్‌: మాట్లాడుతున్న ఏగొండస్వామి

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలో స్వేరోస్‌ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి, పోలీస్‌ స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది, కానిస్టేబుల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కృష్ణారెడ్డి, స్వేరోస్‌ జిల్లా అధ్యక్షుడు బాబు, కత్తి రమేశ్‌, లింగాల శ్రీనివాస్‌, రాజ్‌కుమార్‌, శ్రీనివాస్‌, ఆనంద్‌, అనిల్‌ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌ కవాతు

చిన్నశంకరంపేట(మెదక్‌): పార్లమెంట్‌ ఎన్నికలు సమీస్తున్న నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్‌ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నారాయణగౌడ్‌ మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ బాలస్వామి ఆదేశాలతో పారా మిలటరీ బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. శాంతి భద్రతల రక్షణకు పోలీస్‌ వ్యవస్థ ముందుండి ప్రజాస్వామ్య వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందుకు శాంతియుత వాతవారణం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు.


కవాతు నిర్వహిస్తున్న జవాన్లు

జాతర సందడి.. అద్దెకు ఎడ్లబండి


అద్దెకు తెచ్చిన ఎడ్లు, బండితో భూపాల్‌

పాపన్నపేట(మెదక్‌): ఒకప్పుడు పల్లెల్లో ఇంటింటా ఎడ్ల బండ్లు ఉండేవి. యాంత్రిక యుగంలో దాదాపు కనుమరుగయ్యాయి. కాని ఆచార వ్యవహారాలు, జాతరలు, అంగళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో వ్యయ ప్రయాసల కోర్చి ఎడ్లు, బండ్లను అద్దెకు తెచ్చుకొని జాతరలో బండ్లు తిప్పడానికి సిద్ధమవుతున్నారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్‌కు చెందిన భూపాల్‌ ఏటా ఏడుపాయల జాతరలో ఎడ్లబండి తిప్పుతాడు. అయితే తన వద్ద లేకపోవడంతో ఆచారాన్ని కొనసాగించడానికి టేక్మాల్‌ మండలం తంపులూర్‌లోని ఓ రైతు వద్ద సుమారు రూ.10 వేల ఖర్చుతో అద్దెకు ఎడ్లు, బండ్లు తీసుకొచ్చాడు. శనివారం ఏడుపాయల జాతరలో తిప్పేందుకు సిద్ధమయ్యాడు.

మహిళలకే అధిక ప్రాధాన్యం

నర్సాపూర్‌: 'ఈ బాజా సై ఇండియా' పోటీల్లో మహిళల సంఖ్యను పెంచాలన్న లక్ష్యంతో తమ వంతు కృషి చేస్తున్నామని శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్‌ సొసైటీ చైర్మన్‌ విష్ణురాజు అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీలో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన విష్ణురాజు మాట్లాడారు. మహిళలతో పెట్టుబడులు పెట్టండి, పురోగతిని వేగవంతం చేయండి అనే థీమ్‌తో ఐక్యరాజ్య సమితి ప్రస్తుత సంవత్సరాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో మహిళల కోసం రెండు ఇంజనీరింగు కాలేజీలను ప్రారంభించామని ఆయన వివరించారు. సమావేశంలో బ్రాండ్‌ స్ట్రాటజిస్ట్‌ అండ్‌ ఇండియన్‌ నేషనల్‌ ర్యాలీ డ్రైవర్‌ శివాని పర్మార్‌, హీరో మోటో కార్ప్‌ బ్యాటరీ సెల్‌ ఇంజనీర్‌ ఖుష్బు గుప్తా, రెనాల్ట్‌ నిస్సాన్‌ టెక్‌ డిప్యూటీ జనరల్‌ మేనేజర్‌ దీప్తి సింగ్‌, టాటా మోటార్స్‌ సీనియర్‌ మేనేజర్‌ గున్నం లాస్య, రెనాల్ట్‌ నిస్సాన్‌ డిప్యూటీ జనరల్‌ మేనేజర్‌ గాయత్రీ కెంబురు, బీవీఆర్‌ఐటీ హెచ్‌ఓడీ సుజన, కాలేజీ ప్రిన్సిపాల్‌ సంజయ్‌ దూబె, డైరెక్టర్‌ లక్ష్మిప్రసాద్‌, ఆయా విభాగాల అధిపతులు రాయుడు, మురళీ, మధుబాబు, వరుణ్‌, ప్రతినిధులు కాంతారావు, బాపిరాజు, అశోక్‌రెడ్డి, సురేశ్‌ పాల్గొన్నారు.

ఈబాజా పోటీల్లో టెస్ట్‌ డ్రైవ్‌ పూర్తి

నర్సాపూర్‌: ఈబాజా సై ఇండియా పోటీల్లో భాగంగా శుక్రవారం వాహనాల టెస్ట్‌ డ్రైవ్‌ నిర్వహించారు. పట్టణంలోని బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీలో ఈబాజా సై ఇండియా జాతీయ స్థాయి పోటీలు మూడు రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. కాగా పోటీల కోసం ఏర్పాటు చేసిన ట్రాక్‌పై ఈబాజా వాహనంపై విష్ణు ఎడ్యుకేషనల్‌ సొసైటీ చైర్మన్‌ విష్ణురాజు టెస్ట్‌ డ్రైవింగ్‌ చేశారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్‌ సంజయ్‌దూబె తదితరులు పాల్గొన్నారు.


టెస్ట్‌ డ్రైవ్‌ చేస్తున్న సొసైటీ చైర్మన్‌ విష్ణురాజు

14న ఎమ్మార్పీఎస్‌ సదస్సుకు తరలిరండి

వెల్దుర్తి(తూప్రాన్‌): మెదక్‌ టీఎన్‌జీఓ భవన్‌లో ఈ నెల 14న నిర్వహించే ఎమ్మార్పీఎస్‌ పార్లమెంట్‌ నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సీనియర్‌ నాయకుడు మాసాయిపేట యాదగిరి, జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి పిలుపునిచ్చారు. మండలకేంద్రం మాసాయిపేటలో వారు మాట్లాడుతూ.. సమావేశానికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు.